

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 03, మే 2024
పేజీలు: 04





## మానుకోట గెలుపు రేసులో దూసుకెళ్తున్న బలరాముడు

### గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూకుడు..

### అన్ని నియోజకవర్గాల్లోనూ జేజేలు పలుకుతున్న ప్రజలు

### కలుపుకుని పోయే మనస్థత్వం.. ఆత్మీయ పలకరింపులు..

హైదరాబాద్ స్టేట్ బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-మే02:

**లోక్‌సభ ఎన్నికల ప్రచారం** ముమ్మరంగా కొనసాగుతోంది. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో ఒక్కటైన ఎస్టీ రిజర్వేషన్ మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నట్లు సమాచారం. పోరిక బలరాం నాయక్ ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎండను లెక్క చేయకుండ ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు వెళ్లి ఇందిరమ్మ రాజ్యం కోసం బలరాం నాయక్‌కు ఓటు వేసిగెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడకు వెళ్లిన గత ప్రభుత్వ చేసింది ఏమిలేదని ప్రజలు బహటంగా చేప్పడం గమనర్హం. అంతేకాకుండ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభత్వం ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అవి తమకు అందుతున్నాయని ప్రజలు చెప్పడం విశేషం. మరోపక్కా పోరిక బలరాం నాయక్ గతంలో ఎంపీగా మిగతా 2లో..








## మానుకోట గెలుపు రేసులో

# దూసుకెళ్తున్న బలరాముడు

(మొదటిపేజీ తరువాయి..)

గెలిచి కేంద్రమంత్రి అయ్యాడని ఆసమయాంలో మహబూబాబాద్ నియోజకవర్గానికి కేంద్రం నుండి అనేక పథకాల పేరున నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేయడం జరిగింద. అనాడు నియోజకవర్గంలో చేపట్టిన పనులను ప్రజలు మరచిపోరు. ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నియోజకవర్గాని చుట్టి వేశాడు. ఆయనకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు కొట్టిన పిండి,ఆయన ఎక్కడకు వెళ్లిన అందరినిపేరు పెట్టి పలకరించటం ఆయన నైజం అందుకే ప్రజలు ఆయనను సాధరంగా ఆహ్వానిస్తు బ్రహ్మరథం పడుతున్నారు. వారు చూపుతున్న అభిమాన్ని చూసి మరింత ఉత్సహంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. గత పాలకుల తప్పిదాలు, కాంగ్రెస్ ప్రభత్వ సంక్షేమ పథకాలు బలరాం నాయక్‌కు ఉపయోగపడుతాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఆయనే కాకుండ కాంగ్రెస్ శ్రేణులు కూడ ఎంతో శ్రమకు ఓర్చి ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఆరా తీస్తు.. ఎంపీ అభ్యర్థి బలరామ్‌నాయక్ ఓటు వేయమని కోరుతున్నారు.

తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో మహబూబాబాద్ ఒకటి. 1957 నియోజవర్గాల పునర్విభజన ప్రకారం దీన్ని ఏర్పాటు చేశారు. ఇది ఎస్టీలకు రిజర్వ్ చేయబడిన పార్లమెంట్ నియోజకవర్గం. ఈ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలో 7 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. అవి: నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు. నర్సంపేట మినహా డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వ్ చేయబడ్డాయి.

2002లో ఏర్పాట్కెన డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ అమలు చేసిన తర్వాత 2008లో ఈ నియోజకవర్గం తిరిగి ఉనికిలోకి వచ్చింది. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోరిక బలరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు. సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీనివాసరావుపై 68,957 ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో సహాయ మంత్రిగా పని చేశారు. 2014 ఎన్నికల్లో మహబూబాబాద్‌లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన అజ్మీరా సీతారాం నాయక్ విజయం సాధించారు. ఆయన సిట్టింగ్ ఎంపీ బలరాం నాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

2019 ఎన్నికల్లో ఈ స్థానం నుంచి మాలోతు కవిత టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఆమెకు 462,109 ఓట్లు పోలవ్వగా.. సమీప ప్రత్యర్థి బలరాం నాయక్‌కు 3,15,446 ఓట్లు వచ్చాయి. మొత్తంగా 1,46,663 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాలోతు కవిత మరోసారి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నుంచి బరిలోకి దిగారు. బలరాం నాయక్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తూ మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధపడుతున్నాడు.

2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 6 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా.. భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలిచారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ గెలిచిన ఏకైక సీటు భద్రాచలం మాత్రమే. అయితే, ఆయన (తెల్లం వెంకట్రావు) సైతం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. దీంతో మహబూబాబాద్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ గుప్పిట్లోకి వచ్చినట్లయ్యింది.

ములుగు నుంచి ఎమ్మెల్యేగా గెలు పొందిన సీతక్క రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా వ్యవహరిస్తున్నారు.

ఓటర్లు: మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలో ఎస్టీల జనాభా ఎక్కువ. ఈ నియోజకవర్గంలో మొత్తం 15.30లక్షల ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్ల సంఖ్య 7,46,982 కాగా.. మహిళా ఓటర్ల సంఖ్య 7,83,280 కావడం గమనార్హం. ఈసారి బరిలో ముగ్గురు ఉన్నా..బలరామ్ నాయక్‌కు అనుకూల వాతారణం కనిపిస్తోంది. ప్రజల ఆధరాభిమానాలే బలరాం నాయక్ గెలుసేందుకు సంకేతాలు కనిపిస్తున్నాయి.






# ప్రజా వ్యతిరేక పాలనను అణిచివేయాలి



## సాగు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది

### ఆరు గ్యారెంటీలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 2 :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు మరియు నల్లగొండ పార్లమెంటు ఎన్నికల మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మరియు రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుంది అని, 4 నెలలలోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చింది అని, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సాధ్యం కానీ, హామీలను ఆరు గ్యారెంటీలను ఇచ్చి ప్రజలను మభ్య పెట్టారు అని, సాగు, త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని, ఈ 4 నెలల పాలనలో ప్రజలు పగటి పూటే చుక్కలు చూస్తున్నారు అని, 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్ తప్ప చేసింది ఏమీ లేదు అని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఏం అయ్యింది అని, రైతుబంధు ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు. డిసెంబర్ 9న ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఋణ మాఫీ ఊసే లేధు అని. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఇటీవలే సీ.ఎం రేవంత్ ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్న విషయాన్ని గుర్తు చేశారు, మాజీ ముఖ్యమంత్రివర్యులు కె.సి.ఆర్ ఈ నెల 24వ తేదీ మిర్యాలగూడ నుంచి ప్రారంభించిన బస్ యాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు అని తెలిపారు. తెలంగాణలో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతున్నాం అని భయం పట్టుకున్న కాంగ్రెస్, బీ.జే.పీ పార్టీలు ఈ.సీ కు పిర్యాదు చేసి కే.సీ.ఆర్ బస్సు యాత్రను అడ్డుకుంటున్నారు అని తెలిపారు. రేవంత్ రెడ్డి దుష్పాదజాలం ఈ.సీ ఎందుకు వినిపించట్లే అని ప్రశ్నించారు, అదేవిధంగా ఈనెల 13న జరిగే పోలింగ్ లో నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.

నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ కె.సి.ఆర్ నాయకత్వంలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేది అని, నాలుగు నెలలోనే ప్రజలకు ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగింది. ఒకవైపు నీళ్లు లేక కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పట్టించుకునే నాధుడే కరువు అయ్యాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని అధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా డీ.సీ.ఎం.యస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, అడవిదేవులపల్లి ఎం.పీ.పీ బాలాజీ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, బి.ఆర్.ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, కరీం, లక్ష్మీ నారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, పిస్కే ప్రసాద్, బిక్షం గౌడ్, అసిమ్, మాజీ సర్పంచ్లు రవీందర్ నాయక్, సాయన్న, సచిన్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, కనిగిరి శ్రీను, విష్ణు, వినోద్, వేణు గోపాల్, ఏడుకొండల్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు

- కంకణబద్ధులై పని చేయాలి
- ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం
- గడప గడపకు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి
- కార్యకర్తలే కథానాయకులు
- ఖమ్మం టూ టౌన్ ఏరియా కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం బ్యూరో మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 02:**

కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది.. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వర రావు పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా. కార్యాలయంలో గురు వారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు. మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రింబవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్‌లో మంచి మెజార్టీ ఖాయమన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఈసీ ద్వారా కేసీఆ ర్కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బం ధం చేసారని పేర్కొన్నారు. బీసీకి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలం శెట్టి వీరభద్రం, బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు, వెంకటరమణ, మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి, వినయ్, పార్థసారధి, తాజుద్దీన్ పాల్గొన్నారు.



# కాన్సెప్ట్ పాతదే అయినా మంచి సందేశాన్నిచ్చిన సినిమా శరపంజరం

- మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాడంటూ గట్టు నవీన్ అభినందిస్తున్న ప్రేక్షకలోకం



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మే 02**

చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచేలా 'శరపంజరం' చిత్రం రూపొందిందని, ఈ చిత్రానికి మన ప్రాంత ప్రజలు చూపించిన ఆదరణ మరువలేనిదని చిత్ర కథానాయకుడు, దర్శకులు గట్టు నవీన్ కుమార్ అన్నారు. అంతేకాకుండా కథానాయకుడిగా తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శరపంజరం అని అన్నారు. ఈ చిత్రంలో లయ కథానాయిక. జబర్దస్త్ వెంకీ, జీవన్, రాజమౌళి, ఆనంద్ భారతి, వరంగల్ బాష, మేరుగు మల్లేశం, అలువాల సోమయ్య ప్రధాన పాత్రలు పోషించారని తెలిపారు. ఈ చిత్రానికి టి.తిరుపతి రెడ్డి నిర్మాత. మల్లిక్ ఎంవీకే స్వరాలు సమకూర్చారు. ఈ చిత్రం రెండు వారాల నుంచి విజయవంతంగా ఆయా థియేటర్లలో ప్రదర్శితమవుతున్న తరుణంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ఏషియన్ రామకృష్ణ థియేటర్లో సక్సెస్ మీట్ నిర్వహించిన సందర్భంగా తనతో కలిసి నటించిన సినిమా యూనిట్స్‌కి, ఈ చిత్రానికి ఇంతా గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు దర్శకులు నటుడు గట్టు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న శరపంజరం చిత్రం అంచనాలకు మించి ఆడుతుందని, ప్రేక్షకుల ఆదరణను పొందిందని తెలిపారు. ఈ చిత్రాన్ని చూసిన ప్రేక్షకులు ఉద్వేగంతో బయటకు వస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలోని గంగిరెద్దుల వారి జీవనం, జోగిని వ్యవస్థల ఆధార భూతంగా చిత్రం రూపొందిందని, యదార్ధ సంఘటనలను ఆధారంగా చేసుకున్న చిత్రమని పేర్కొన్నారు. నటీనటులు సాంకేతిక నిపుణులు మంచి పనితీరు కనబరిచి పోటీ పడి నటించారని . 90 శాతం సినిమాను తొర్రూరు పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించామని, స్థానికుల నుంచి గొప్ప సహకారం అందిందని తెలిపారు. ఇది పూర్తిగా జీరో బడ్జెట్ చిత్రమని, ఈ సినిమాలో పేరు మోసిన నటులు ఎలాంటి పారితోషికం ఆశించకుండా పనిచేశారని, వారి సహకారం మరువలేనిదన్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తుందని, జీరో బడ్జెట్ లో ఇంత నాణ్యమైన సినిమా ఎలా తీశారని అనేకమంది అడుగుతున్నారని తెలిపారు. డబ్బు ఖర్చు పెడితేనే రిచ్ నెస్ రాదని, అది మన ఆలోచనల్లో ఉండాలన్నారు. జీరో బడ్జెట్ తో, స్థానిక నటీనటులతో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లకు వెళ్లి చూసి అఖండ విజయాన్ని అందించారని తెలిపారు. ఈ చిత్రాన్ని రెండు వారాలపాటు విజయవంతంగా ప్రదర్శించడంలో కీలకపాత్ర పోషించిన ఏషియన్ మాల్ అధినేతలు సునీల్ నారంగ్, సీఓ వరుణ్ మల్హోత్రా , భరత్ నారంగ్, మోహన్ రెడ్డి, రాంబాబు, తొర్రూరు ఏషియన్ రామకృష్ణ థియేటర్ మేనేజర్ సయ్యద్ పాషా, ప్రోప్రైటర్ మోహన్ రెడ్డిలకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ లయ, జబర్దస్త్ వెంకీ, రాజమౌళి, జీవన్, నటులు మేరుగు మల్లేశం గౌడ్, అలువాల సోమయ్య, కెమెరామెన్ మస్తాన్ సిరిపాటి, మ్యాజిక్ కళ్యాణ్ , పెద్ద వంగర వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలె మోహన్ రావు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# జననేతకు జననీరాజనం..

- గల్లిగల్లి గులాబీ జెండాలే గులాబీ జెండాలతో నిండిపోయిన నాచారం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బ్యాండ్ మేళాల మంగళ హారతులతో ఎర్రగుంట వాసుల ఘన స్వాగతం
- నాయకుడు కాదు ప్రజా సేవకుడు..
- మల్కాజ్గిరి రణంలో గెలిచేది రాగిడి లక్ష్మారెడ్డి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్:**

మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్రలో భాగంగా నాచారంలోని ఎర్రకుంటలో జరిగిన ఇంటింటి ప్రచారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కలిసి గడపగడపకు తిరుగుతూ ఓటర్లందరినీ కలిసి ఓట్లు అభ్యర్థించారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటులో గులాబీ జెండా ఎగరవేస్తామని ఉప్పల్ నియోజకవర్గంలో ఏ డివిజన్ కు వెళ్లిన ప్రజలు మంగళహారతులతో డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకుతూ రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని గంటపదంగా తెలుపుతున్నారు స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డి గత 25 సంవత్సరాల నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు సహాయం చేసిన ప్రజా సేవకుడు బండారి లక్ష్మారెడ్డి అలాంటి వ్యక్తిని మన సమస్యలన్నీ పార్లమెంటులో వినిపించాలంటే మన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపవలసిన అవసరం ఉంది ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికులాగా పనిచేసే భారీ మెజారిటీతో నన్ను గెలిపించారు అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని నాకన్నా ఎక్కువ మెజారిటీతో గెలిపించి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పోరేటర్ మేడల మల్లికార్జున గౌడ్, నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు విఠల్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు, దాసరి కర్ణ, రాజబాబు, భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



# బంధం శ్రీనివాసరావును పరామర్శించిన లింగాల, కొండబాల

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 02:**

మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి ఇటీవల మరణించగా వారి దిశ దిన కర్మకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరై వాళులర్పించారు.బంధం శ్రీనివాసరావును పరామర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బంధం శ్రీనివాసరావు సతీమణి విజయలక్ష్మి దశదిన కర్మలో పాల్గొన్న వినోద్‌రావు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 02:**

బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామం లో మాజీ మధిర మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి విజయలక్ష్మి దశ దిన ఖర్మ సందర్భంగా ఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు హాజరై స్వర్గీయ శ్రీమతి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ బోళ్ళ బిక్షపతి బోయినపల్లి పటేల్, చింతకాని బిజెపి నాయకులు కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు పండగ సీతారాములు యాదవ్, దొడ్డ నాగరాజు పాల్గొన్నారు.

# అంబటి వెంకటయ్యకి సంతాపం తెలియజేసిన బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మే 02:**

చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి వెంకటయ్య గారు (93) బుధవారం రాత్రి కన్నుమూశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు అంబటి ఇంటి వద్దకు వచ్చి తన ప్రకాడ సానుభూతిని తెలియజేసి, వారి కుమారులు అంబటి శాంతయ్య ని, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి చింతించకుండా ధైర్యంగా ఉండమని చెప్పడం జరిగింది. నివాళులర్పించిన వారిలో చింతకాని మండల బిజెపి యువమోర్చ అధ్యక్షులు కొండా గోపితో పాటు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు మరియు బూత్ అధ్యక్షులు నాయుడు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు, సుందర్రావు, బుర్ర శ్రీను పాల్గొన్నారు.

